The Draft Prospectus filed with the NSE EMERGE shall be made available for the public comments, if any, for the period of at least 21 days from the date of such filing and hosting the same on the website of the NSE at www.nseindia.com, website of the Issuer at www.tbexim.com and on the website of LM i.e. Khandwala Securities Limited at www.kslindia.com. Our Company invites the public to give their comments on the Draft Prospectus filed with the EMERGE Platform of NSE ("**NSE EMERGE**"), with respect to the disclosers made in the Draft Prospectus. The members of the public are requested to send the copies of their comments to NSE EMERGE and/or Company Secretary and the Compliance Officer of the Issuer and/or LM at their respective address mentioned below and the same should reach on or before 5:00 P.M. on the 21st day from the aforesaid date of filing of Draft Prospectus with NSE EMERGE.

Investment in equity and equity related securities involve a degree of risk and investors should not invest any funds in this Issue unless they can afford to take the risk of losing their investment. Investors are advised to read the risk factors carefully before taking an investment decision in this Issue. For taking an investment decision, investors must rely on their own examination of the issuer and the Issue including the risks involved. The securities have not been recommended or approved by the Securities and Exchange Board of India ("**SEBI**") nor does SEBI guarantee the accuracy or adequacy of the Draft Prospectus. Specific attention of investors is invited to the section titled *"Risk Factors"* on page 22 of the Draft Prospectus.

Any investment decision may only be taken after the draft prospectus ("**Draft Prospectus**" or "**DP**") has been filed with RoC and must be based soley on the basis of such Draft Prospectus, as there may be any material changes in the Prospectus from the Draft Prospectus. Equity Shares, when offered through Prospectus are proposed to be listed on NSE EMRGE.

For details of share capital and capital structure of the Company and the names of the signatories to the Memorandum of the Association and number of Equity Shares subscribed by them, see *"Capital Structure"* on page 67 of the Draft Prospectus. The Liability of the members of our company is limited.

For details of the main objects of the issuer as contained in the Memorandum of the Association, see *'History and Certain Corporate Matters'* on page 151 of the Draft Prospectus.

LEAD MANAGER	REGISTRAR TO THE OFFER	COMPANY SECRETARY AND COMPLIANCE OFFICER
KHANDWALA SECURITIES LIMITED	Skyline Financial Services Pvt.Ltd.	TIRUPATI
Khandwala Securities Limited Registered Office: G-II, Ground Floor, Dalamal House, Nariman Point, Mumbai – 400 021, Maharashtra, India. **Telephone:** +91 224 076 7373 **E-mail:** ipo@kslindia.com **Website:** www.kslindia.com **Investor Grievance Email ID:** mbinvestorgrievances@kslindia.com **SEBI Registration Number:** INM000001899 **Contact Person:** Mr. Alok Desai	**Skyline Financial Services Private Limited** Registered Office: D-000A, First Floor, Okhla Industrial Area, Phase-I New Delhi -110020 **Tel:** 11-40450193-197 **Email:** ipo@skylinerta.com **Website:** www.skylinerta.com **Investor Grievance Email ID:** grievances@skylinerta.com **SEBI registration number:** INR000003241 **Contact Person:** Mr. Anuj Rana	**TIRUPATI BALAJI EXIM LIMITED** **Ruchika Gulati, Company Secretary and Compliance Officer** 155, Industrial Area-A, Ludhiana, Millerganj, Ludhiana, Punjab 141003 **Telephone:** +91 82880 70689; **Facsimile:** N.A.; **E-mail:** cs@tbexim.com Investors can contact the Company Secretary and Compliance Officer, the LM or the Registrar to the Issue in case of any pre-Issue or post-Issue related grievances, such as non-receipt of letters of Allotment, non-credit of allotted Equity Shares in the respective beneficiary account, non-receipt of refund orders or non-receipt of funds by electronic mode.

All the capitalized terms used herein and not specifically defined shall have the same meaning as ascribed to them in Draft Prospectus.

For, **TIRUPATI BALAJI EXIM LIMITED**
Sd/-
Ruchika Gulati
Company Secretary & Compliance Officer

Date : August 17, 2026
Place : Ludhiana

TIRUPATI BALAJI EXIM LIMITED is proposing, subject to applicable statutory and regulatory requirements, receipt of requisite approvals, market conditions and considerations, to make initial public issue of Equity Shares and has filed Draft Prospectus with NSE EMERGE on August 17, 2026 ("**Draft Prospectus**"). The Draft Prospectus is available on the website of NSE at www.nseindia.com, Issuer at www.tbexim.com and on the website of LM i.e. Khandwala Securities Limited at www.kslindia.com. Any potential investor should note that the investment in the Equity Shares involves high degree of risk and for details relating to such risk kindly refer *"Risk Factors"* on page 22 of the Draft Prospectus. Potential investors should not rely on the Draft Prospectus filed with NSE EMERGE for making any investment decision.

The Equity Shares have not been and will not be registered under the U.S. Securities Act 1933, as amended (the "**Securities Act**") or any state securities laws in the United States and may not be offered or sold within the United States or to, or for the account or benefit of, "U.S. persons" (as defined in Regulation S of the Securities Act), except pursuant to an exemption from, or in a transaction not subject to, the registration requirements of the Securities Act. Accordingly, the Equity Shares will be offered and sold (i) in the United States only to "qualified institutional buyers", as defined in Rule 144A of the Securities Act, and (ii) outside the United States in offshore transactions in reliance on Regulation S under the Securities Act and in compliance with the applicable laws of the jurisdiction where those offers and sales occur.

There will be no public offering of the Equity Shares in the United States.

KIRIN ADVISORS

THE BUSINESS DAILY
FOR DAILY BUSINESS
FINANCIAL EXPRESS

తాగునీటికే తొలి ప్రాధాన్యం

- కృష్ణా బేసిన్‌లో 76.63 శాతం.. గోదావరిలో 68.1 శాతం నీరు : మంత్రి ఉత్తమ్

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలోని ప్రజల తాగు నీటికే తొలి ప్రాధాన్యత ఇస్తామని నీటి పారుదల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని జలసౌధలో రాష్ట్రంలోని జలాశయాల నీటిమట్టాలు, ప్రవాహాలు, తాగునీటి అవసరాలు, ఖరీఫ్ సీజన్‌కు సాగునీటి విడుదలపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రాబోయే సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో భారీగా వర్షాలు కురుస్తాయనీ, ఎగువ నుంచి పెద్దఎత్తున వరదలు వస్తాయని ముందుగానే ఊహించుకుని నీటి నిర్వహణ ప్రణాళికలు రూపొందించడం సమంజసం కాదన్నారు. ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో మిగిలిన వర్షాకాలంపై అనిశ్చితి కొనసాగుతున్నందున తాగునీటి భద్రతే ముఖ్యమన్నారు. అదే సమయంలో అందుబాటులో ఉన్న మిగులు జలాలను ఖరీఫ్ పంటలకు అందించాలని అధికారులను ఆదేశించారు. కృష్ణా పరీవాహక ప్రాంతంలోని ప్రధాన జలాశయాల్లో మొత్తం 973.68 టిఎంసిలకు గాను 746.12 టిఎంసిలు (76.63), గోదావరి బేసిన్‌లో 306.20 టిఎంసిలకు గాను 208.38 టిఎంసిలు (68.1) అందుబాటులో ఉన్నాయని మంత్రికి అధికారులు వివరించారు. కృష్ణాపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ఉమ్మడి ప్రాజెక్టుగా ఉన్న నాగార్జునసాగర్‌లో ప్రస్తుతం 164 టిఎంసిల నీటి నిల్వ ఉందని, ప్రాజెక్టు సామర్థ్యం 312 టిఎంసిలు కాగా, ఇంకా 47 శాతం మేర వరద జలాలను స్వీకరించే అవకాశం ఉందని తెలిపారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ కింద నల్లగొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల్లో 6.4 లక్షల ఎకరాలకు పైగా ఆయకట్టు ఉన్న నేపథ్యంలో సాగునీటి అవసరాలను జాగ్రత్తగా అంచనా వేయాలని సూచించారు. శ్రీరాంసాగర్, నిజాంసాగర్, లోయర్ మానేరు డ్యాం, సింగూరు సహా గోదావరి బేసిన్ లోని ప్రాజెక్టుల పరిధిలో అందుబాటులో ఉన్న నీటి పరిస్థితిని పరిశీలించి, సాగునీటి విడుదలకు అవకాశం ఉన్నచోట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎస్ఎల్‌బిసి ఇన్‌లెట్, అవుట్‌లెట్ రెండు వైపుల నుంచి కొనసాగుతున్న పనులపై ఇంజినీర్లు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, భద్రత విషయంలో రాజీపడకుండా పనుల వేగాన్ని పెంచాలని ఆదేశించారు. పోలవరం ప్రాజెక్టు వల్ల రాష్ట్రంపై ఏర్పడే ముంపు ప్రభావంపై అధ్యయనం చేస్తున్న ఐఐటీ నిపుణులతో సంప్రదింపులు జరపాలని సూచించారు. అంతర్రాష్ట్ర జల వివాదాలపై ట్రిబ్యునల్‌లో కొనసాగుతున్న విచారణలు, సుప్రీంకోర్టులోని కేసులు, కృష్ణా జలాల నిర్వహణ, విద్యుత్ ఉత్పత్తి, తదితర అంశాలపై ఇంజనీరింగ్, న్యాయ విభాగాల అధికారులు సమగ్రమైన నోట్ సిద్ధం చేయాలని ఆదేశించారు. జలవనరులకు సంబంధించిన అన్ని సాంకేతిక అధ్యయనాల్లో కేంద్ర జల సంఘం (సిడబ్ల్యుసి), భారత వాతావరణ శాఖ (ఐఎండి) తాజా సమాచారాన్నే ప్రామాణికంగా తీసుకోవాలని సూచించారు.

తప్పు సరిదిద్దుతున్నాం!

- 22ఏ నిషేధిత జాబితాపై ప్రజలు ఆందోళన చెందొద్దు
- 15 రోజులపాటు రోజువారీగా దరఖాస్తుల పరిశీలన

ప్రజాశక్తి హైదరాబాద్ బ్యూరో

ఇందిరమ్మ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ పేదవాడికి అన్యాయం చేయబోదని, పేదవాడి న్యాయబద్ధమైన భూమిలో ఒక్క అంగుళం కూడా ఈ ప్రభుత్వం తీసుకోదని, వారి హక్కులు, ఆస్తులకు సంపూర్ణ రక్షణ కల్పిస్తామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో తన కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడారు. 22ఏ నిషేధిత జాబితా వల్ల ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. తప్పును ఒప్పుకుని సరిదిద్దుతున్నామని వివరించారు. ఇప్పటికే ప్రక్రియ ప్రారంభమైందని, 24 గంటల్లోనే మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో 30, రంగారెడ్డి జిల్లాలో నాలుగు మొత్తం 34 రిజిస్ట్రేషన్లు జరిగాయని వివరించారు.

సాంకేతిక లోపంతో 22ఏ జాబితాలోకి

హైకోర్టు ఆదేశాల మేరకు 22ఏ నిషేధిత భూముల వివరాలను ఆన్‌లైన్ సాఫ్ట్‌వేర్‌లో అప్‌లోడ్ చేసే క్రమంలో క్షేత్రస్థాయిలో జరిగిన పొరపాట్లను ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన సరిదిద్దుతోందని మంత్రి అన్నారు. బాధ్యతాయుతమైన ప్రభుత్వంగా పొరపాటును పారదర్శకంగా అంగీకరించి అదే సమయంలో జరిగిన తప్పును సరిదిద్దే బాధ్యతను కూడా తీసుకున్నామని, ప్రజలను ఇబ్బందుల్లో వదిలేసే ప్రభుత్వం తమది కాదని స్పష్టం చేశారు. వివిధ జిఒలు, మెమోల ద్వారా గత ప్రభుత్వాల కాలంలో క్రమబద్ధీకరించబడిన ప్రయివేట్ భూములు, హైకోర్టు, జిహెచ్ఎంసి/హెచ్ఎండిఎ అనుమతులు పొందిన స్థలాలు ఆన్‌లైన్ అప్‌లోడింగ్‌లో సాంకేతిక లోపం కారణంగా 22ఏ జాబితాలోకి వచ్చాయని వివరించారు. ఈ సమస్యను ప్రభుత్వం వెంటనే గుర్తించిందనీ, బాధితులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా రిజిస్ట్రేషన్ల ప్రక్రియను పునరుద్ధరించామని అన్నారు. 22ఏ సమస్యల త్వరిత పరిష్కారం కోసం రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ ఐజీ, ఇతర ఉన్నతాధికారులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశామని చెప్పారు. రాబోయే 15 రోజులపాటు ఈ కమిటీ రోజువారీగా దరఖాస్తులను పరిశీలించి ఆస్తులన్నింటినీ తక్షణమే పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

విమర్శించడం చాలా సులువు

22ఏలో భూములు పెట్టి, వాటిని తొలగించడానికి డబ్బులు వసూలు చేస్తున్నారంటూ బిఆర్ఎస్ నేత హరీశ్ రావు చేస్తున్న ఆరోపణలపై పొంగులేటి ఘాటుగా స్పందించారు. "విమర్శలు చేయడం చాలా సులువు కానీ బాధ్యత తీసుకోవడం అంత సులువు కాదు. 22ఏ విషయంలో పొరపాటు జరిగిందని మేము బహిరంగంగా అంగీకరించాం. ఆ పొరపాటును సరిదిద్దే బాధ్యతను కూడా తీసుకున్నాం.'అని పొంగులేటి అన్నారు. వారు పదేండ్లు అధికారంలో ఉన్నప్పుడు ధరణి పేరుతో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులకు, జరిగిన తప్పులకు ఏనాడైనా బాధ్యత తీసుకున్నారా? కనీసం క్షమాపణ చెప్పారా? అని ప్రశ్నించారు.

పేదవాడి సమస్యను రాజకీయంగా వాడుకోవడం మానేయాలని సూచించారు. పేదవాడి న్యాయబద్ధమైన భూమిలో ఒక్క అంగుళం కూడా అన్యాయం జరగనివ్వబోమని స్పష్టం చేశారు. తప్పు జరిగితే దాన్ని అధికారుల మీదకు నెట్టేసి చేతులు దులుపుకోవడం తమ ప్రభుత్వ విధానం కాదన్నారు. పదేండ్లు అధికారంలో ఉన్న హరీశ్‌రావుకు 30 శాతం కమీషన్లు ఎందుకు గుర్తుకొస్తున్నాయో ప్రజలకు తెలుసని చెప్పారు. కాళేశ్వరం విషయంలో జరిగిన పరిణామాలకు హరీశ్‌రావు ఏనాడైనా బాధ్యత తీసుకున్నారా?అని ప్రశ్నించారు.

ఆధారాలుంటే ప్రజల ముందు పెట్టాలి

బిజెఎల్‌పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేస్తున్న ఆరోపణలపై మంత్రి పొంగులేటి స్పందిస్తూ తాటాకు చప్పుళ్లకు తాను భయపడనని అన్నారు. తనపై ఏదైనా ఆరోపణ చేస్తే ఆధారాలతో మాట్లాడాలనీ, ఆధారం ఉంటే ప్రజల ముందు పెట్టాలని డిమాండ్ చేశారు. ఫీనిక్స్, రాఘవ తదితర సంస్థలతో వ్యాపార రంగంలో లావాదేవీలు జరగడం సహజమని అన్నారు. వాటిని పట్టుకుని రాజకీయ ఆరోపణలు చేయడం సరికాదని చెప్పారు.

ఎంబిబిఎస్, బిడిఎస్ ప్రవేశాల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ పునఃప్రారంభం

- ఈ నెల 20 వరకు అవకాశం
- కెఎన్ఆర్‌యుహెచ్ఎస్ రిజిస్ట్రార్ డాక్టర్ జెవి వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రయివేటు మెడికల్, డెంటల్ కాలేజీల్లో 2026–27 విద్యా సంవత్సరానికి కన్వీనర్ కోటా కింద ఎంబిబిఎస్, బిడిఎస్ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం తిరిగి ప్రారంభించింది. అభ్యర్థుల నుంచి వచ్చిన పలు అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకుని ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు మరో అవకాశం కల్పించినట్లు తెలిపింది. మంగళవారం ఈ మేరకు కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ జెవి వెంకటేశ్వర్లు ఒక ప్రకటన విడుదల చేశారు. నీట్ యూజీ–2026లో నిర్ణీత కటాఫ్ స్కోర్ కంటే ఎక్కువ మార్కులు సాధించి అర్హత పొందిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, సర్టిఫికెట్ల అప్‌లోడ్ ప్రక్రియ మంగళవారం మధ్యాహ్నం మొదలైందని, అది ఈ నెల 20 సాయంత్రం ఆరు గంటల వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే తమ దరఖాస్తులను సమర్పించిన అభ్యర్థులు మళ్లీ రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. అభ్యర్థులు ఇతర వివరాల కోసం గతంలో జారీ చేసిన నోటిఫికేషన్, ప్రాస్పెక్టస్‌ను పరిశీలించాలని సూచించారు. అర్హులైన అభ్యర్థులు https://tsmedadm.tsche.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చునని తెలిపారు.

మోబీక్విక్ కు రూ.7.61 కోట్ల నికర లాభం

హైదరాబాద్ : ప్రముఖ ఫిన్‌టెక్ సంస్థ మోబీక్విక్ 2026-27 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికం (క్యూ1)లో రూ. 7.61 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసి, వరుసగా మూడో త్రైమాసికంలోనూ లాభాల బాటను కొనసాగించింది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో రూ. 41.92 కోట్ల నష్టాన్ని మూటగట్టుకున్న కంపెనీ, వ్యయ నియంత్రణ చర్యలతో కార్యకలాపాల వ్యయాన్ని 12.6 శాతం తగ్గించుకుని మెరుగైన ఆర్థిక ఫలితాలను సాధించింది. ఈ త్రైమాసికంలో నికర రాబడి 3.72 శాతం పెరిగి రూ. 281.41 కోట్లకు చేరింది.

ఉద్యమకారుల వర్గీకరణ ముసాయిదా, సంక్షేమ విధివిధానాలపై సమీక్ష

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

ఉద్యమ కారుల వర్గీకరణ ముసాయిదా, సంక్షేమ విధి విధానాలపై మంగళవారం హైదరాబాద్‌లో కెకె ఇంటి వద్ద సమీక్ష నిర్వహించారు. ఈ భేటీలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎమ్. కోదండరామ్, కమిటీ ఎగ్జిక్యూటివ్ సభ్యులు మోతె శోభన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఎస్. రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఇటీవల అమరదీపం వేదికగా 16 రోజుల పాటు 13వేల మందికి పైగా ఉద్యమకారులు, ప్రజాసంఘాలు, వివిధ జేఏసీలతో నిర్వహించిన విస్తృత సంప్రదింపుల ద్వారా సేకరించిన అభిప్రాయాలు, విజ్ఞప్తుల ఆధారంగా రూపొందించిన 'చర్చలపై ఒక ముసాయిదా నోట్'పై చర్చించారు. మొదటి కేటగిరీ (అమరుల కుటుంబాలు): ఉద్యమ క్రమంలో అమరులైన వారు (సుమారు 1400 మంది వరకు సమాచారం ఉండగా, గతంలో కొందరికి మాత్రమే సహాయం అందింది). మిగిలిన అర్హులైన అమరుల కుటుంబాలను గుర్తించి పూర్తి న్యాయం చేయడం. రెండో కేటగిరీలో పోలీసు కాల్పుల్లో, లాఠీచార్జీల్లో శాశ్వత అంగవైకల్యం పొందిన వారు, ఆత్మహత్యాయత్నాల్లో తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులుంటారని తెలిపారు. మూడో కేటగిరీలో తొలిదశ (1969), మలిదశ ఉద్యమాల్లో ప్రివెంటివ్ కస్టడీ, రిమాండ్, తీవ్ర జైలు శిక్షలు అనుభవించిన విద్యార్థులు, ఉద్యమకారులుంటారని పేర్కొన్నారు. నాలుగో కేటగిరీ ఉద్యమ సమయంలో క్రిమినల్ కేసులు, బెయిలబుల్/నాన్-బెయిలబుల్ సెక్షన్ల కింద కేసులు ఎదుర్కొన్న శ్రేణులుంటారని తెలిపారు. ప్రత్యేక కేటగిరీలో కేసులు నమోదు కానప్పటికీ.. ఉద్యమ నిర్మాణంలో క్రియాశీలకంగా పాల్గొన్న ప్రభుత్వ ఉద్యోగులు, మహిళా ఉద్యమకారులు, ధూమ్-ధామ్ కళాకారులు వివిధ సంస్థల సభ్యులుంటారని పేర్కొన్నారు. జార్ఖండ్, ఉత్తరాఖండ్ తరహాలో సంక్షేమ పథకాలకు పూర్తి చట్టబద్ధత కల్పించడంతో పాటు శాశ్వత కమిషన్ లేదా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సూచించారు.

అద్భుతమైన సాహితీమూర్తి వెంకట్ నాగం

- ఆచార్య కొలకలూరి ఇనాక్

ప్రజాశక్తి కల్చరల్

తెలుగు సాహిత్యంలో తనదైన ముద్ర వేసిన రచయిత వెంకట్ నాగం ఒక అద్భుతమైన సాహితీమూర్తి అని ప్రముఖ రచయిత, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. మంగళవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభ , తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంయుక్త నిర్వహణలో రచయిత వెంకట్ నాగం రచించిన "రచ్చబండ చర్చలు" , "కలగూర గంప" పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమం గానసభ అధ్యక్షుడు కళావిఎస్ జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగింది. ఆచార్య కొలకలూరి ఇనాక్ మాట్లాడుతూ కాలం రచయితగా, నిక్కచ్చిగా వ్యాసాలు రాసే నిఖార్సయిన విశ్లేషకుడిగా ఆయన సమాజానికి దిశానిర్దేశం చేశారని పేర్కొన్నారు. వెంకట్ నాగం రాసిన ప్రతి వ్యాసం ఎంతో తృప్తిగా, ఆనందంగా, అంకితభావంతో రాసినట్లుగా స్పష్టమవుతుందని తెలిపారు. కళలు, సాహిత్యం, సమాజ పోకడలపై ఆయన చూపిన నిక్కచ్చితనం, సత్యసంధత పాఠకులను ఆలోజింపజేస్తాయని వివరించారు. సభను ప్రారంభించిన తెలుగు అకాడమీ చైర్మన్ ఆచార్య కూరపాటి వెంకటనారాయణ మాట్లాడుతూ మాతృభాషపై ఉన్న మక్కువతో రచయిత వెంకట్ నాగం "భాషను అభివృద్ధి చేయాలి", "రక్షించుకోవాలి" అనే రెండు విశిష్టమైన గ్రంథాలను రచించడం అభినందనీయమని కూరపాటి వెంకటనారాయణ పేర్కొన్నారు. మాతృభాషలో సమాజానికి ఉపయోగపడే అనేక అంశాలపై పుస్తకాలను తీసుకురావడం శుభపరిణామమని ఆయన అన్నారు. రోజురోజుకూ విధ్వంసమవుతున్న సామాజిక విలువలను పరిరక్షించుకోవడానికి, తెలుగు భాషా వికాసానికి ఇటువంటి పుస్తకాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. మాతృభాషను కాపాడుకుంటూ, తదుపరి తరాలకు అందించాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో వంశీ సంస్థ అధ్యక్షుడు డాక్టర్ వంశీ రామరాజు పాల్గొన్నారు. రచయిత వెంకట్ నాగం మాట్లాడుతూ తన పుస్తకాల వెనుక ఉన్న భావజాలాన్ని, రచనలోని అనుభవాలను సభతో పంచుకున్నారు. కాగా కలగూర గంప గ్రంథాన్ని ఆచార్య కొలకలూరి ఇనాక్ కు రచయిత వెంకట్ అంకితమిచ్చారు. సభా కార్యక్రమానికి ముందు సంయుక్త చే సంగీత విభావరీ, అనంతరం నిప్పాని వెంకట రత్నమాల చే సంగీత నృత్య కార్యక్రమాలు ఆహూతులను విశేషంగా అలరించాయి.

రచ్చబండ చర్చలు, కలగూర గంప పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సభికులు

IN THE COURT OF THE HON'BLE PRL SENIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT L.B NAGAR
O.S.No. 241 OF 2026

Between:
1)Budidha Venu Gopal Reddy S/o. Budidha Bal Reddy Aged about 45 years Occ: Pvt Employee Plot No:20, Shiva Ganga Colony Saroornagar, L B Nagar, Ranga reddy District-500074.
2)Budidha Vijendar Reddy S/o. Budidha Bal Reddy Aged about 36 years Occ: Pvt Employee Plot No:20, Shiva Ganga Colony Saroornagar, L B Nagar, Ranga reddy District-500074.
...Plaintiffs

AND
1.The Tahsildar/The Mandal Revenue Officer, Saroornagar Mandal, Ranga Reddy District.
2. All Concerned
...Defendants

The plaintiffs / pertitioners here in have filed the above suit against you seeking the suit for declaration, declaring the plaintiffs as of suit schedule property being the legal heir of the deceased Budidha Chandrakala W/o Late Budidha Bal Reddy. Over the Suit Schedule of Property herein and the said suit stands posted on **24.08.2026** for your appearance and counter, if any. Your therefore hereby directed to appear before this honourable court on the above said date at **10:30** A.M. either in person or through your consel , failing with the matter will be decided in your absence as per the law.

SCHEDULE OF PROPERTY
All that the property bearing plot nos 20 in Sy.No.66/8, admeasuring 300 sq. yards, are equivalent to 250.83 Sq. Mtrs, Situated at Mansoorabad village, Plot No:20, Shiva Ganga Colony, Saroornagar, L B Nagar,Ranga reddy District-500074.
BOUNDARIES FOR ENTIRE LAND
North : Plot No 21 **South :** Plot No 19
East : Plot no 5 **West :** 30 Feet Wide Road

// BY ORDER OF THE HONOURABLE COURT
Sd/- GADE SHARAT KUMAR
Advocate
H.No.3-11-473/1, Shiva Mahindra Nilayam, Shiva Ganga Colony, L. B. Nagar, Hyderabad – 5000740 Mob: 9292900292

పరిశోధన ఫలితాలు రైతులకు చేరాలి

- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

ప్రజాశక్తి హైదరాబాద్ బ్యూరో

ప్రయోగశాలలో జరిగిన పరిశోధన ఫలితాలు రైతులకు చేరాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సాగుతోనే భవిష్యత్ అని, ఆ దిశగా రైతు నిలదొక్కుకునే పద్ధతులు రావాలన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని ఉద్యాన కళాశాలలో రూ.10 కోట్లతో నిర్మిస్తున్న హార్టికల్చర్ రీసెర్చ్ కాంప్లెక్స్‌కు మంగళవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌తో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు. సీడ్ ప్రాసెసింగ్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వ్యవసాయ, ఉద్యాన రంగాలు లాభసాటిగా ఉండాలంటే ప్రతి ఆధునిక టెక్నాలజీ రైతుకు చేరాలన్నారు. చిన్న, సన్న కారు రైతులకు ఆధునాతన సాగు పద్ధతులు అందుబాటులో ఉండాలని చెప్పారు. రైతులు సొంతంగా విత్తనోత్పత్తి చేసుకునే రకాలను శాస్త్రవేత్తలు రూపొందించి రైతులకు అందించాలని సూచించారు. కరోనా సమయంలో అన్ని ఇతర బిజినెస్‌లు బంద్ అయినా కేవలం వ్యవసాయమే సాగిందని గుర్తు చేశారు.

పామ్ ఆయిల్ సాగులో తెలంగాణ నెంబర్ వన్ స్థానానికి ఎదిగిందని, భవిష్యత్‌లో 10 లక్షల ఎకరాలకు చేరుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మండలం, జిల్లా కేంద్రాల్లో ఆధునిక సమాచారంతో కూడిన డెమోలు రైతులకు అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. హరితవిప్లవంతో భూములు విషతుల్యమయ్యాయని, రసాయన ఎరువులు, పురుగు మందులు విచక్షణ రహితంగా వాడటం వల్ల చాలా దేశాలు మన ఉత్పత్తులను ఎగుమతి చేసుకోవటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో వనరులకు కొదవ లేదని, సరైన విధంగా వాడుకుంటే వ్యవసాయంలో లీడర్ గా ఎదుగుతుందని చెప్పారు. రాష్ట్రంలో 70శాతం పైగా కూరగాయల కొరత ఉందని, బీహార్ నుంచి దిగుమతి చేసుకోవటం మంచి పరిణామం కాదని అన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల

వర్సిటీ ల్యాండ్ కాపాడుకుంటెనే భవిష్యత్ ఉంటుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు. ఎల్‌నినో పరిస్థితులనే ఎదుర్కొనేందుకు ఏప్రిల్ నుండే కంటెన్జెన్సీ ప్రణాళిక సిద్ధంగా ఉంచామని వ్యవసాయ శాఖ కార్యదర్శి కె.సురేంద్ర మోహన్ చెప్పారు. కూరగాయలు, పూలు, ఔషధ మొక్కలు, విత్తనాలపై సమగ్ర పరిశోధనలు చేపట్టేందుకు హార్టికల్చర్ రీసెర్చ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేస్తున్నామని వర్సిటీ వైస్ చాన్సలర్ డా. డి.రాజి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో విత్తన ధృవీకరణ అథారిటీ డైరెక్టర్ డా. ఏ. కిరణ్ కుమార్, రిజిస్ట్రార్ డాక్టర్ భగవాన్, డీన్ డా. చీనా, రీసెర్చ్ డైరెక్టర్ డా. లక్ష్మీనారాయణ, పీజీ డీన్ డా. సురేష్, బోర్డు సభ్యులు పంకజ్ రెడ్డి, శిఖా మణి, అనిల్ ఈపూర్, డా. పి.ప్రశాంత్, డా.అనిత కుమారి, డా.సునందిని, ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 18 నుంచి 'డిజైన్ డెమోక్రసీ' నాలుగో ఎడిషన్

ప్రజాశక్తి - హైదరాబాద్ : ప్రముఖ డిజైన్ ఫెస్టివల్ 'డిజైన్ డెమోక్రసీ' తన నాలుగో ఎడిషన్‌ను సెప్టెంబర్ 18, 19, 20 తేదీల్లో హైదరాబాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ఆర్కిటెక్చర్, ఇంటీరియర్స్, ఫర్నిచర్ రంగాలకు వేదికగా నిలిచే ఈ ప్రదర్శనలో 200కు పైగా బ్రాండ్లు, 150 మందికి పైగా నిపుణులు పాల్గొననుండగా, 30,000 మందికి పైగా సందర్శకులు హాజరవుతారని సంస్థ సహ-వ్యవస్థాపకులు పల్లికా శ్రీవాస్తవ్, శైలజా పట్వారీ తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లో వారు మీడియాతో మాట్లాడుతూ.. కాన్వాస్, మ్యూజ్, అటెలియర్, ఆల్కెమీ అనే నాలుగు హాళ్లలో 'మ్యూజియం ఆఫ్ తెలంగాణ'తో పాటు అల్పాజ్ మిల్లర్, సుసానే ఖాన్ వంటి ప్రముఖుల ప్యానెల్ చర్చలు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయన్నారు. భారతీయ డిజైన్ భవిష్యత్తును తీర్చిదిద్దే సృజనాత్మక పర్యావరణ వ్యవస్థను నిర్మించడమే లక్ష్యంగా ఈ ఎడిషన్‌ను నిర్వహిస్తున్నామన్నారు.

నేడు విద్యుత్ సౌధ ముట్టడి

- జయప్రదానికి టిజిపిఇ జెఎసి పిలుపు

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలోని విద్యుత్ ఉద్యోగులు, ఆర్టిజన్లు, పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం హైదరాబాద్ విద్యుత్ సౌధలో నిర్వహించనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని టిజిపిఇ జెఎసి ఒక ప్రకటనలో పిలుపునిచ్చింది. విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేయాలని జూన్ 18న ట్రాన్స్‌కో, జెన్కోతో పాటు విద్యుత్ డిస్కంల యాజమాన్యాలకు విన్నవించామని తెలిపారు. రెండు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు యాజమాన్యం నుండి ఎటువంటి ప్రతిస్పందన లేకపోవడంతో, తప్పని పరిస్థితుల్లో ఆందోళనకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. యాజమాన్యం విధించే బెదిరింపులకు లొంగకుండా విద్యుత్ ఉద్యోగులందరూ ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని జెఎసి విజ్ఞప్తి చేసింది.

IN THE HON'BLE COURT OF THE V SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS AT :: HYDERABAD
O.S. No.214 OF 2025

Between:
State Bank of India, Ashok Nagar Branch, H.NO.1, 1-10-21, 10-67, Opp: Street Number 1, Ashok Nagar, Himayatnagar, Hyderabad-500 020. Rep. by its Chief Manager/Authorized Officer
... Plaintiff

AND
Marapaka Srinivasa Rao S/o Venkataiah
... Defendant

To
Marapaka Srinivasa Rao S/o Venkataiah Aged about 49 years, Occ: Employee Q.No.BF-217, B Colony, KTPS, Paloncha, Khammam-507 115.

Please take notice that as you are evading to taking notices sent by the Hon'ble Court, notice to you in this daily has been ordered by the Hon'ble Court and you are hereby directed to appear either in person or through duly instructed Advocate at **10-30** AM on **10-09-2026** in the above mentioned Court or else the matter will be determined on the basis of the available material without any further notice to you as ordered by the Court.

SMT. RAPAKA ARUNA, B.A, B.L.,
Advocate
11-78, Flat No.203, Sri Sai Manssion,Pragathinagar, Gaddiannaram,Hyderabad–60.

BEFORE THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL-CUM-XVI ADDL. DISTRICT JUDGE AT :: NANDIGAMA
M.V.O.P. No:11 of 2026

Between:
Tammisetty Yesu Babu and 2 others
...Petitioners.
And
Mallela Naraih and 2 others
... Respondents
R2. Beeravolu Shasidhar Reddy, S/o Srinivas, Indian, Owner of the bus bearing No. NL02B5555, R/O Flot No.304, Kalkoti Residency, Jaya Nagar, Near Kings Beakary, Kukatpalli,Tirumalgiri,Hyderabad, Telangana State. PIN:500072

పై నెం.MVOPలో ప్రతివాదులైన మీకు ఎన్ని మార్లు దావా నోటీసులు పంపిన సమన్లు అమలు జరగనందున, దావాలో సమన్లు అమలుజరుపుటకు పత్రికా ముఖంగా ప్రచురించి సమన్లు అమలు చేయవలెనని కోర్టు వారు ఆదేశించి యున్నారు. కావున పై ప్రతివాదులు శ్రీ కోర్టు వారి ముందు హాజరగుటకు 01-09-2026 తేదికి వాయిదా వేసి వున్నారు. కావున పై ప్రతివాదులు సదరు వాయిదా తేదీన శ్రీ కోర్టుకు స్వయంగా గాని, న్యాయవాది గారి ద్వారా గాని హాజరై తమ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల తమ పరోక్షమందు తీర్మానం చేయబడును.

//శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో//
ఇట్లు
షేక్ కరిముల్లా, ఎన్.ఆషాలత, షేక్ సమీర్ బడేమియా, షేక్ జాన్ బాషా
న్యాయవాదులు.
నందిగామ Cell:9949119011

ఆదర్శ పంచాయతీలుగా ఏజెన్సీ గ్రామాలు

- అభివృద్ధిలో సర్పంచులు లీడ్ తీసుకోవాలి : మంత్రి సీతక్క

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

ఏజెన్సీ ప్రాంతాలను దేశానికే ఆదర్శంగా నిలిచే గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ఎంసిహెచ్ఆర్‌డిలో ఏజెన్సీ ప్రాంతాలకు చెందిన మహిళా సర్పంచులకు నిర్వహిస్తున్న మూడు రో